@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | బుధవారం, 08 నవంబర్ 2023 | పేజీలు: 04



## రాహుల్ గాంధీకి ఎవుసం తెలుసా?



### ధరణి తీసేస్తే రైతుబంధు రాదు..

- గొడ్డలి భుజాన పెట్టుకుని తిరుగుతున్నారు
- అందుకే ఆలోచించి ఓటేయాలి..
- ఆగమాగం అయితే వెనక్కి పోతాం..
- పదేళ్లుగా తెలంగాణ ప్రశాంతంగా ఉంది..
- కాంగ్రెస్ వస్తే మళ్లీ మత కల్లోలాలు తప్పవు
- పెద్దపల్లి సభలో సీఎం కేసీఆర్ విమర్శలు

నేటి ఫోకస్ న్యూస్, పెద్దపల్లి-నవంబర్7:

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీఎం కేసీఆర్ దూకుడు కొనసాగిస్తున్నారు. తనదైన స్టైల్లో రోజుకు మూడు నాలుగు నియోజకవర్గాల్లో ప్రసంగాలు చేస్తున్నారు. మంగళవారం కూడా చెన్నూర్, మంథని, పెద్దపల్లి నియోజకవర్గాల్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం పాల్గొన్నారు. పెద్దపల్లి సభలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ కీలక నేత రాహుల్‌గాంధీపై విమర్శలు గుప్పించారు. ధరణిని బంగాళాఖాతంలో పడేస్తమంటూ రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. 'రాహుల్‌గాంధీ ధరణిని తీస్కపోయ్ బంగాళాఖాతంలో వేస్తం అంటున్నడు. ఆయన ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తమని మాట్లడతడు. దీనిపై రైతులు సీరియస్‌గా ఆలోచన చేయాలన్నారు.. వాళ్లు కుళ్లా చెప్తున్నరు. ధరణిని తీసేసేందుకు గొడ్డలి భుజాన పెట్టుకుని రెడీగా ఉన్నరు. మరి ధరిణిని తీసేస్తే రైతుబంధు ఎట్లొస్తది..? వడ్లమ్మిన పైసలు ఎట్లొస్తయ్..? రైతు చనిపోతే రైతు బీమా ఎట్లొస్తది..? మళ్లీ ఎమ్మార్వో ఆఫీసు, పహనీ నకల్‌లు, అగ్రికల్చర్ ఆఫీసర్ సంతకం అనుకుంట తిరగాలె. ఎన్నెకరాలు మిగతా 2లో..

### కాంగ్రెస్ హయాంలో రైతులకు అష్టకష్టాలు

- అప్పుల కోసం తలుపులు, మోటర్లు పీక్కుపోయింది మరుస్తామా?
- ఇప్పుడిప్పుడే రైతుల మొఖాలు తెల్లబడుతున్నాయి..
- కరెంట్, రైతుబంధుతో ఆనందంగా ఉన్నారు
- వారొస్తే ఇవన్నీ ఆగమవుతయి
- బీసీలంతా చైతన్యం కావాలి
- మంథని సభలో సీఎం కేసీఆర్

2



## బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ సీఎం

### నీళ్లు, నియామకాలపై బీఆర్ఎస్ మోసం

- బీఆర్ఎస్, కాంగ్రెస్ నాణానికి బొమ్మాబొరుసు
- లిక్కర్ అవినీతిలో ఎవరినీ వదిలి పెట్టేది లేదు
- పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని ప్రభుత్వం
- హైదరాబాద్ బీసీ సభలో ప్రధాని మోడీ పిలుపు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్7:

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం వచ్చిందని, నీళ్లు, నిధులు, నియామకాలపై బిఆర్ఎస్ మోసం చేసిందని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఎందరో అమరులయ్యారని ప్రధాని గుర్తు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ నేతలను విడిచిపెట్టామని కాంగ్రెస్ నేతలు మాపై ఆరోపణలు చేస్తున్నారని, అవినీతి చేసిన వారిని కచ్చితంగా జైలులో వేస్తామని మోదీ హెచ్చరించారు. 'బీసీల ఆకాంక్షలను బిఆర్ఎస్‌ఎప్పుడూ పట్టించుకోలేదు. తెలంగాణలో వేల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మిగతా 2లో..



### బీఆర్ఎస్ ఓటమి ఖాయం

- ఢంకా భజాయించి చెబుతున్నా
- తొమ్మిదేళ్లుగా అధికారంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ విరోధి
- విరోధిని ఇంటికి పంపాల్సిన అవసరం ఉంది
- రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
- బీసీ ఆత్మ గౌరవ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబరు7:

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ ఆత్మ గౌరవ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమ్మక్క-సారలమ్మ, యాదాద్రి లక్ష్మీ నరసింహా స్వామివారిని పీఎం మిగతా 2లో..



### ఏదో ఒక రోజు సీఎం అవుతా..


- అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు
- కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2

### సకల జనుల సమరంతోనే తెలంగాణ

- తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కిన బీఆర్ఎస్
- రాష్ట్రం ఏర్పాడ్డా ఫలాలు సామాన్యులకు అందడం లేదు
- మోడీ ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు
- హైదరాబాద్ మోడీ సభలో జనసేనాని పవన్ కళ్యాణ్

2





### టీ.కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగలు

- అయా నియోజకవర్గాల్లో నిరసనలు..
- నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్న నేతలు

2

### మీరు పడ్డ గోసలను యాది చేసుకోండి

- మీకోసం యుద్ధం చేసి జైలుకు పోయిందెవరో చూడండి
- ఒక్క ఉద్యోగం భర్తీ చేయకుండా జాబ్ క్యాలెండర్‌ను నమ్మేదెవరు?
- బీజేపీకి అవకాశమిస్తే... 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- బీసీ నాయకుడే ముఖ్యమంత్రి అవుతారు
- కరీంనగర్‌లో పాదయాత్ర ప్రారంభించిన బండి సంజయ్

నేటి ఫోకస్ న్యూస్, కరీంనగర్-నవంబర్7:

నిరుద్యోగ తమ్ముళ్లారా.. కేసీఆర్ రాక్షస పాలనలో మీరు పడ్డ గోసలు ఈ 23 రోజులు గుర్తుచేసుకోండి. మీ కుటుంబాలు పడుతున్న బాధలను యాది చేసుకోండి. 9 ఏళ్లుగా ఒక్క ఉద్యోగం భర్తీ చేయకుండా జాబ్ క్యాలెండర్ అంటూ మభ్యపెడుతున్న మిగతా 2లో..





### డబ్బు, కమీషన్ల కోసమే మేడిగడ్డ ప్రాజెక్టు

- తొందరగా పూర్తి చేయడం వల్లే ఈ దుస్థితి
- టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం విమర్శ

నేటి ఫోకస్ న్యూస్, జయశంకర్ భూపాలపల్లి-నవంబర్6:

రాష్ట ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టును డబ్బు, కమీషన్ల కోసం తొందరగా పూర్తి చేయడం వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని టీజేఎస్ అధ్యక్షుడు మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

నేటి ఫోకస్ న్యూస్
బుధవారం, 08 నవంబర్, 2023

## ఏదో ఒక రోజు సీఎం అవుతా..

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబరు7:** కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి పదవిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏదో ఒక రోజు సీఎం అవుతానని ఆయన అన్నారు. కానీ నాకు సీఎం కావాలని లేదని కోమటిరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా తన హయాంలోనే జరిగిందన్నారు. మీ ఆదరణ చూస్తుంటే చర్మం వలిచి చెప్పులు కుట్టించినా తక్కువేనని ఆయన అన్నారు. మాయమాటలు చెప్పి 2018లో బీఆర్ఎస్ గెలిచి.. మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పోలింగ్‌కు ముందు రైతుబంధు డబ్బులు అకౌంట్‌లో వేస్తారు.. మోసపోవద్దన్నారు. ఏపీలో కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుంది అని తెలిసినా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు. ఉద్యోగ ఖాళీల భర్తీలో ప్రభుత్వం విఫలమైందన్నారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఆత్మహత్యల కోసం తెలంగాణ తెచ్చుకోలేదన్నారు.ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగులకు జీతాలు సరైన సమయంలో అందించడంలో కేసీఆర్ సర్కార్ విఫలమైందని ఆయన మండిపడ్డారు. ఉపాధి అవకాశాలు కల్పన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఒకటో తేదీనే జీతాలు ఇస్తామన్నారు.

## డబ్బు, కమీషన్ల కోసమే మేడిగడ్డ ప్రాజెక్టు

**నేటి ఫోకస్ న్యూస్, జయశంకర్ భూపాలపల్లి-నవంబర్6:** రాష్ట్ర ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టును డబ్బు, కమీషన్ల కోసం తొందరగా పూర్తి చేయడం వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం విమర్శించారు.అందుకే బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజాస్వామ్య తెలంగాణను ఏర్పాటు చేసేందుకే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్‌ను ఓడించకపోతే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని.. ఓడించగలిగితేనే భవిష్యత్‌లో పురోగతినే ఉంటుందని కోదండరాం అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీ గురించి నిపుణుల కమిటీలు చెప్పిన విషయాలు తప్పని చెప్పే రాష్ట్ర ప్రభుత్వం.. అసలు జరిగిన విషయం చెప్పక పోవడమే చోద్యంగా ఉందన్నారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని కోదండరాం డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించినపుడు.. 7వ బ్లాక్‌లో 20 పియర్, బ్రిడ్జ్ కుంగిపోయి గేట్ వంగి పోయి కనబడినట్లు తెలిపారు. బ్లాక్ మొత్తం 10 మీటర్ల లోతు నుంచి బేస్ ఏర్పాటు చేసి పియర్లు నిర్మించారని, దానివల్ల మొత్తం బ్లాక్ కొత్తగా నిర్మాణం చేపట్టవలసి వస్తుందని చెప్పారు.

దండుపాళ్యం ముఠా మాటలు నమ్మకండి. అట్లాగే మీకోసం యుద్ధం చేసిన బీజేపీని గుర్తుంచుకోండి. రాబోయే ఎన్నికల్లో మీరిచ్చే తీర్పుతో బీఆర్ఎస్ నేతల మైండ్ బ్లాంక్ కావాలె....' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ యువకులకు పిలుపునిచ్చారు. ఇచ్చిన మాట మేరకు బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడంతోపాటు ఏటా జాబ్ క్యాలెండర్ ను ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. వయోపరిమితిని సడలించి నిరుద్యోగులకు జరిగిన నష్టాన్ని పూడుస్తామన్నారు. బీసీ నాయకుడే సీఎం అవుతారని ఉద్ఘాటించారు. కేసీఆర్ కు దమ్ముంటే... ఆయన రాజకీయ వారసుడెవరో ఎన్నికల తరువాత ఎవరిని సీఎం చేస్తారో ప్రకటించాలని సవాల్ విసిరారు. కరీంనగర్ లోని 24వ డివిజన్ లో పాదయాత్ర ప్రారంభించిన బండి సంజయ్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ బీజేపీకి ఓటేయాలంటూ అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ? కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా నిన్న నామినేషన్ దాఖలు చేసిన. పాదయాత్ర చేస్తూ ప్రజలను కలుసుకుంటున్న. నిన్న నామినేషన్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా యువత వేలాదిగా తరలివచ్చి భారత్ మాతా కీ జై... జై శ్రీరాం అంటూ బీజేపీకి మద్దతు తెలిపారు. ఈ ర్యాలీ చరిత్ర సృష్టించింది. బీజేపీ విజయానికి ఇది సంకేతం. బీఆర్ఎస్ నేతలకు ఈ ర్యాలీని చూసి మైండ్ బ్లాంక్ అయ్యింది. ? ఇప్పుడు పెద్ద ఎత్తున డబ్బులిచ్చి వేల మందిని తీసుకొచ్చి పోటీగా ర్యాలీ నిర్వహించేందుకు బీఆర్ఎస్ నేతలు యత్నిస్తున్నారు. మీరెన్ని చేసినా గెలుపు బీజేపీదే. ఇది నా మాట కాదు.. కేసీఆరే నిర్ణయానికి వచ్చారు. అందుకే బి.ఫాం ఇవ్వకుండా చాలా రోజులు ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థిని తిప్పలు పెట్టిండు. దీనినిబట్టి తీర్పు ఎప్పుడో డిసైడ్ చేశారు. బండి సంజయ్ అవినీతిపరుడు కాదు... ఎక్కడా భూ కబ్జాలు చేయలే. ఎవరినీ ఇబ్బంది పెట్టలే. ఇయాళ బీఆర్ఎస్ నేతల లెక్క లంగ దందా, దొంగ దందాలు చేసేటోడిని వెంటపెట్టుకుని తిరగలే. కమీషన్లు ఇప్పిస్తేనే పోలీస్ స్టేషన్లలో పనులు అయ్యేటట్లు నేను చేయడం లేదన్నారు. నన్ను ఎంపీగా గెలిపిస్తే వేల కోట్ల నిధులు తీసుకొచ్చిన. అభివృద్ధి చేస్తున్న. కేంద్ర నిధులు తీసుకొచ్చిన. కానీ అభివృది అడ్డుకుంటోందెవరు. రేషన్ కార్డు కూడా ఇయ్యలేనోడు ఎవరు ఆలోచించుకోవాలన్నారు.

## మీరు పడ్డ గోసలను యాది చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి..)

బండి సంజయ్ పేదల కోసం పోరాడుతున్నడు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతునైన. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పోరాటాలు చేసి సమాజాన్ని ఏకం చేసిన. ఇప్పుడు నేను గెలిస్తే... ఆయనకు ఏకు మేకు అవుతాననే భయంతో కరీంనగర్ కు వందల కోట్లు పంపి నన్ను ఓడించాలని చూస్తున్నడు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కేసీఆర్ కొడుకు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు. సీఎం కొడుకుగా కాకుంటే ఆయనది బిచ్చపు బతుకే. అయినా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నడు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాడట... ఈ 9 ఏళ్లపాటు నువ్వు చేసిందేమిటి ఏ గడ్డి పీకినవ్ ఎందుకు ఉద్యోగాలియ్యలే. జాబ్ క్యాలెండర్ ఎందుకియ్యలే. నిరుద్యోగుల ఉసురు ఎందుకు పోసుకున్నవ్ అసలు మళ్లీ నీ ప్రభుత్వం వస్తే కదా...50 లక్షల మంది నిరుద్యోగులు బీఆర్ఎస్ పార్టీని తరిమి తరిమి కొట్టబోతున్నారని కేసీఆర్ కొడుకుకు అర్థమైంది. అందుకే ప్రతిరోజు మళ్లీ ఛాన్స్ ఇస్తే జాబ్ క్యాలెండర్ ను ఏర్పాటు చేసి ఏటా ఉద్యోగాలు భర్తీ చేస్తానని మాయ మాటలు చెబుతున్నడు. నిరుద్యోగ తమ్ముళ్లారా... ఈ 10 ఏండ్లలో ఉద్యోగాల కోసం మీరు పడ్డ గోసను ఇంకో 23 రోజులు గుర్తుంచుకోండి. మీ కుటుంబాలు పడుతున్న బాధలను గుర్తు చేసుకోండి. మీరిచ్చే తీర్పుతో బీఆర్ఎస్ బాక్సులు బద్దలు కావాలె. మీరిచ్చే తీర్పుతో మరే రాజకీయ పార్టీ కూడా నిరుద్యోగులను మోసం చేయాలనే ఆలోచన రాకుండా చేయాలే. బీజేపీ అధికారం లోకి వస్తే ఇచ్చిన హామీ మేరకు బీసీ నాయకుడే సీఎం అవుతారు. బీజేపీ ఈ విషయాన్ని చెబుతుంటే... బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీలను కించపరుస్తున్నడు. నేను కేసీఆర్ ను సవాల్ చేస్తున్నా... నీకు దమ్ముంటే బీసీ వ్యక్తిని సీఎం చేస్తానని చెప్పే దమ్ముందా? కనీసం గతంలో ఇచ్చిన మాటకు నిలబడి దళితుడిని సీఎం చేసే దమ్ముందా? నువ్వు నిజంగా మనిషివైతే.. నీలో తెలంగాణ రక్తమే ప్రవహిస్తే... నీ రాజకీయ వారసుడెవరో ప్రకటించే దమ్ముందా? నా సవాల్ కు స్పందించాలి.? బంగారు తెలంగాణ తెస్తానని కేసీఆర్ చెప్పిన మాటలు నమ్మి జనం ఓట్లేస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిండు. పేదల ఉసురు పోసుకున్నడు. అందుకే ఈ ఎన్నికలు తెలంగాణ ఆత్మగౌరవానికి, బీఆర్ఎస్ నేతల అహంకారానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు. ధర్మ రక్షకులకు, ధర్మ ద్రోహులకు..... రజాకార్లకు, రామరాజ్య స్థాపకులకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి. రామరాజ్యం కావాలా? రజాకార్ల రాజ్యం కావాలా? తేల్చుకోండి.కాంగ్రెస్, ను గెలిపిస్తే... కాసులకు అమ్ముడుపోతారు. ప్రమాణ స్వీకారం చేయకముందే పార్టీలు మారే చరిత్ర కాంగ్రెస్ ది. 2014లో 21 మందిని గెలిపిస్తే 10 మంది అమ్ముడుపోయారు. 2018లో 19 మందిని గెలిపిస్తే ఏకంగా 14 మంది టోకుగా అమ్ముడుపోయారు.

# రాహుల్‌కు ఎవుసం తెలుసా?

(మొదటి పేజీ తరువాయి..)

ఉందంటరు..? ఎంతొస్తదంటరు..? రూ.80 వేలు వస్తయంటే నాకు ఓ రూ.30 వేలు ఇయ్యి సంతకం పెడుతం అంటరు. అంతేనా.. కాదా..? అంటే మళ్ల దళారీ రాజ్యం వస్తది. అందుకే ఇయ్యన్నీ ఆలోచించి ఓటేయాలె' అని సీఎం కేసీఆర్ కోరారు.

ఈ వందేండ్లలో ఈ పదేండ్లే తెలంగాణ ప్రశాంతంగా ఉన్నది.. రాష్ట్రంలో కర్ఫ్యూ లేదు.. లొల్లి లేదు అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం గత పదేండ్ల నుంచి ప్రశాంతంగా ఉంది. ఈ 100 ఏండ్లలో ఈ పదేండ్లే తెలంగాణ ప్రశాంతంగా ఉన్నది. కర్ఫ్యూ లేదు.. పంచాయితీ లేదు.. లొల్లి లేదు. మంచిగా ఉన్నది.. అందరం కలిసిమెలిసి బతుకుతున్నాం. అదే కాంగ్రెస్ ఉన్నప్పుడు తెల్లారితే కర్ఫ్యూ, మతకల్లోలాలు, ఆ పంచాయితీలన్నీ ఎవరు పెట్టారో ఆలోచించాలి. ఓటు అనేది ముఖ్యం. పాలిటిక్స్ కూడా చాలా ముఖ్యం. రాయి ఏందో.. రత్నం ఏందో గుర్తు పట్టాలి. పార్టీల వైఖరి కూడా చాలా ముఖ్యం అని కేసీఆర్ అన్నారు. 'ఎవరికిపడితే వాళ్లకు ఓటేయొద్దు. ఆగం కావద్దు. ధరణిని తీసేస్తే మళ్లీ పాత రోజులే వస్తయ్. దళారీ రాజ్యమే అయితది. రిజిస్ట్రేషన్ల కోసం నానా తిప్పలు అయితయ్. వెనుకటి లెక్కనే మీ భూమి మీద ప్రభుత్వంలో ఉన్న అధికారులకు పెత్తనం వస్తది. వాళ్లు తల్చుకుంటే ఎవరి భూమిని ఎవరి పేరు మీదకైనా మార్చే పరిస్థితులు మళ్లీ వస్తయ్. కానీ ధరణి ఉంటే.. ముఖ్యమంత్రి కూడా మీ భూమిని ఇంకొకరి పేరు మీదకు మార్చలేడు. మరి కాంగ్రెస్ పార్టీ ధరణి తీసేయాలనుడు కరెక్టేనా..? దీనిపై మీరు గ్రామాల్లో చర్చ పెట్టాలె. రాహుల్‌గాంధీ కూడా ధరణిని తీసేయాలంటున్నడు ఎట్ల కథ అని ఆలోచన చేయాలె. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతదనేది మీ ఊర్లల్ల తెల్వనోళ్లకు మీరే అర్థమైతట్లు చెప్పాలె. ప్రజల మేలు కోరే పార్టీకే ఓటేయాలి. అప్పుడు మీ బతుకులు బాగుంటయ్. రాష్ట్రం ఇంకింత బాగుపడుతది' అని కేసీఆర్ అన్నారు. పేదల సంక్షేమం ఎవరైనా ఆలోచించారా? పేదింటి పిల్ల పెళ్లికి లక్ష రూపాలు ఇవ్వాలని ఏ ప్రభుత్వమన్న ఆలోచించిందా? అంటూ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు.'పేదల సంక్షేమం ఆలోచించారా? ఎన్నడన్న ఎవడన్నా పేదల పిల్లల పెళ్లయితే ఓ లక్ష రూపాలు ఇవ్వాలని ఏ ప్రభుత్వమైనా ఆలోచించిందా? వాళ్ల మైండుకన్నా తట్టిందా? పేదవాళ్లు ఉంటే వాళ్ల కండ్లు చూపించాలి.. కళ్ల అద్దాలు ఇవ్వాలి.. కంటి వెలుగు ప్రోగ్రామ్ పెట్టాలని ఓ గవర్నమెంటన్నా ఆలోచించిందా ? ఆడ పిల్లలు ప్రసూతికి పోతే.. డాక్టర్లు అడ్డమైన దోపిడీ చేస్తే.. కేసీఆర్ కిట్టు పెట్టి గవర్నమెంట్ దాఖాలను బలోపేతం చేశాం. ఏవిధంగా 13లక్షల కుటుంబాలకు కల్యాణలక్ష్మి వచ్చిందో మీకు తెలుసునన్నారు. ఏ విధంగా పేదలను ఆదుకుంటున్నామో తెలుసు. చేనేత కార్మికుల కోసం బతుకమ్మ చీరలను తీసుకువచ్చాం. అవి పీతాంబరాలు కాకపోవచ్చు. అటు కార్మికులకు బతుకుతున్నరు. ఇటు పేదసాదలకు ఓ చీర దొరుకుతున్నది. రెండు ప్రయోజనాలు నెరవేరుతున్నాయ్. ఇలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. విద్య విషయంలో ఇవాళ రెసిడెన్షియల్ కళాశాలలు వచ్చాయ్. పెద్దపల్లిలో కూడా చాలా ఉన్నయ్. ఎంతబాగున్నయ్ కాలేజీలు. అందరికీ పెట్టుకున్నాం. గిరిజనులకు, మైనారిటీలకు, బీసీలకు పెట్టినాం, ఎస్సీలకు పెట్టినాం. ఈ మధ్య నాపై ఒత్తిడి వచ్చింది. ఓసీలం మేం కూడా ఉన్నం. మాదాంట్లో పేదలున్నారు మాకు కాలేజీలు వద్దా అని అడిగారు. అందుకే మొన్న నియోజకవర్గానికో ఒకటి చొప్పున 119 ఓసీల కోసం రెసిడెన్షియల్ స్కూల్స్ పెడతామని ప్రకటించాం. ఎవరు పేదలైతే వారికి న్యాయం జరగాలి. ఎంత బ్రహ్మాండమైన విద్య దొరుకుతుంది విద్యార్థులకు. మరి ఈ రెసిడెన్షియల్ పాఠశాలలను వాళ్లు ఎందుకు పెట్టలేదో ఆలోచించాలి' అన్నారు. ఈ రోజు బస్తీ దవాఖాలు, పల్లె దవాఖానాలు, అమ్మ ఒడి వాహనాలు, కేసీఆర్ కిట్ ఇవన్నీ సామాజిక బాధ్యతతో, సామాన్య, నిరుపేద ప్రజలకు అవసరమైన స్కీమ్స్ తీసుకువచ్చాం. గతంలో ఇవన్నీ ఎందుకు ఆలోచన చేయలేదు అని అడుగుతున్న. ప్రజలు కూడా ఆలోచన చేయాలి.

## కాంగ్రెస్ హయాంలో రైతులకు అష్టకష్టాలు

**నేటి ఫోకస్ న్యూస్, మంథని-నవంబర్7:** కాంగ్రెస్ హయాంలో రైతులు ఎన్నో బాధలు పడ్డారని సీఎం కేసీఆర్ చెప్పారు. యాభై ఏండ్లకు పైగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏనాడు రైతుల మేలును పట్టించుకోలేదని విమర్శించారు. మంథని నియోజకవర్గంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడిన సీఎం.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని కట్టకపోతే తలుపులు పీక్కపోయిన విషయాన్ని గుర్తుచేశారు. కర్ణాటకలో 5 గంటల కరెంటు ఇస్తున్నమని గప్పాలు కొట్టిన ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కూ చురకలు వేశారు.'కాంగ్రెస్ హయాంలో పంట పెట్టుబడి కోసం బ్యాంకుల నుంచి అప్పు తెచ్చుకున్న రైతు తిరిగి కట్టకపోతే ఇంటి తలుపులు పీక్కపోయింద్రు. బావుల కాడి మోటార్లు ఎత్తుకపోయింద్రు. అంతేగానీ రైతుల కోసం నాడు ఒక్క రూపాయి ఇయ్యలే. ఇప్పుడు రైతుబంధు అనే పథకాన్ని సృష్టించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. దాంతో ఇయ్యాల్ల కొంచెం కొంచెం రైతుల మొఖాలు తెల్లబడుతున్నయ్. రైతుబంధు రూపంలో పెట్టుబడి వచ్చి, పంటలకు 24 గంటల కరెంటు వచ్చి ఇప్పుడిప్పుడే రైతులు గడ్డకుపడే పరిస్థితి వస్తున్నది' అని సీఎం చెప్పారు. 'గ్రామాలు సల్లగుండాలె, వ్యవసాయ స్థిరీకరణ జరగాలె, రైతులు మంచిగ బతుకాలె అని నిర్ణయించి తాము రైతుబంధు, రైతు బీమా తదితర పథకాలు తీసుకొచ్చినం. కానీ, పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు దుబారా అంటున్నడు. కేసీఆర్‌కు ఏం పని లేక రైతుబంధు తెచ్చిండు అంటున్నడు. నిజంగా రైతుబంధు దుబారనేనా..? రైతు బంధును ఎత్తేసేందుకు కాంగ్రెస్ గొడ్డలి భుజాన పెట్టుకుని రెడీగా ఉన్నది. వాళు గెలిస్తే రైతు బంధుకు రాం రాం అంటరు. తీర్థం బోదాం తిమ్మక్క అంటే నేను గుల్లె, నువ్వు సల్లె. తియ్యగ పుల్లగ మాట్లాడితె నమ్మి గోల్‌మాల్ కావద్దు. తర్వాత నేను చేయగలిగేది కూడా ఏముండదు. మీరే కొట్లాడాల్సి వస్తది. నేను 24 ఏండ్లు కొట్లాడిన. ఇగ మీదే బాధ్యత' అని అన్నారు.'ఇప్పుడున్న పీసీసీ అధ్యక్షుడు ఏమంటున్నడు..? కేసీఆర్ కరెంటును దుబారా చేస్తున్నడు, 24 గంటలు ఎందుకు, 3 గంటలు చాలు అంటున్నడు. మరి 3 గంటల కరెంటు సరిపోతదా..? కర్ణాటకల ఇదే కథ చేసింద్రు. ఎన్నికల ముందు 24 గంటలు ఇస్తమని చెప్పింద్రు. ఇప్పుడు 5 గంటలు ఇస్తున్నం అంటున్నరు. కానీ 4 గంటలే ఇస్తున్నరు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇక్కడ ఓ సభల మాట్లాడుతూ.. తమ దగ్గర రోజుకు 5 గంటల కరెంటు ఇస్తున్నం, కేసీఆర్ కావాలంటే నువ్వు బెంగళూరుకు రా సూద్దువు అంటున్నడు. దానికి నేనేమన్నా? 24 గంటల కరెంటు ఇస్తోళ్ల దగ్గరికొచ్చి నువ్వు 5 గంటలు ఇస్తున్నం అంటే దేంతోటి నవ్వాల్రా బాబు నాకర్థతమైతలేదని చెప్పిన' అని సీఎం వ్యాఖ్యానించారు. : కొంతమంది నాయకులు పైసల కోసం అమ్ముడుపోవచ్చు.. కానీ మంథని ప్రజలకు చైతన్యం ఉంది.. నీవేం రంది పడాల్సిన అవసరం లేదని మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా కల్పించారు. మంథని నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

బీఆర్ఎస్ పార్టీకి హైకమాండ్ ఢిల్లీలో ఉండదు. మన బాసులు తెలంగాణ ప్రజలే. ప్రజలు ఏది కోరితే అదే జరుగుతది. మన నిర్ణయాలు ఇక్కడే జరుగుతాయి. కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఢిల్లీలో స్విచ్ వేస్తేనే ఇక్కడ లైట్లు వెలుగుతాయి. ఇవన్నీ వట్టి పోసిగాళ్లే. టికెట్ల కోసం ఆఫీసులు కాలబెట్టుకుంటున్నారు. అలా లేదు మన దగ్గర. అందర్నీ బ్యాలెన్స్ చేసుకుని ముందుకు పోతున్నాం. వారికి డజన్ మంది సీఎంలు. ఏడాదికి ఎంత మంది మారుతరో తెలియదు.. కర్ణాటకలో ఏం జరుగుతుందో చూస్తున్నాం. ఒక నిశ్చితమైన అభిప్రాయం లేకుండా, ఒక సిద్ధాంతం లేకుండా, రాష్ట్రానికో నీతి పెట్టారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ కదా..? తెలంగాణలో ప్రకటించిన స్కీమ్స్ ఛత్తీస్‌గఢ్‌లో పెట్టారా..? పంజాబ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లో చేస్తున్నారా..? ఏ ఎండకు ఆ గొడుగు పట్టి ఎన్నికలు అయిపోగానే బయటపడాలనేది కాంగ్రెస్ పని అని కేసీఆర్ ధ్వజమెత్తారు. మీ మధ్యలో ఉండే మధును గెలిపించాలి. పుట్ట మధు అధైర్య పడుతున్నారు. కొంత మందిని కొనుక్కుపోతున్నారని. వారి మీద ఊర్లో రియక్షన్ వస్తది. నువ్వేం చింతించే పని లేదు. కొన్నోడు, అమ్ముడు పోయినోడు ఎవరో తెలిసిపోతది. నేను కరీనంరగ్ ఎలక్షన్ల ఉన్నప్పుడు అట్లనే చేశారు. చొప్పదండి నియోజకరవ్గంలో ఐదుగురు పార్టీ మండల అధ్యక్షులను కొనేశారు. ఆ ఊర్లలో వారిని దంచింద్రు.. ఐదు ఓట్లు కూడా రాలేదు. ఇక్కడ కూడా అదే జరుగుతది. నీవేం రందీపడకు ప్రజలకు చైతన్యం ఉంది. ఆ పైసల కోసం మోసపోయేటోళు కాదు ప్రజలు. నూరు కథల పడ్డా.. ప్రజల మనసులో ఏముందంటే గ్యారెంటీగా బీఆర్ఎస్ సర్కార్ వస్తది అందులో అనుమానం లేదు. అలాంటప్పుడు మధు ఉంటే లాభమైతది.. వేరే ఆయన ఉంటే లాభమైతదా..?

# బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ సీఎం

(మొదటి పేజీ తరువాయి..)

యువతను మోసం చేస్తున్న బీఆర్ఎస్ వెళ్లిపోవాలా, వద్దా అని ప్రశ్నించారు. . మీ ఆశీర్వాదంతోనే నేను ప్రధాని అయ్యాను. నేను ప్రధాని అయ్యేందుకు ఎల్బీ స్టేడియం వేదిక అయ్యింది. అదే సంకల్పంతో తెలంగాణకు బీసీ సీఎం అవుతారు. ఇక్కడి నుంచే తెలంగాణకు బీసీ సీఎం రాబోతున్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీపైనే విశ్వాసంతో ఉన్నారు. ఈ నెలతో నాకు విడదీయరాని అనుబంధం ఉంది. అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారు. 9 ఏళ్లుగా విరోధి అధికారంలో ఉన్నారుని మోదీ అన్నారు. తెలంగాణలో మార్పు తుఫాన్ కనిపిస్తోంది. తెలంగాణ సర్కార్ బీసీలను పట్టించుకోవడం లేదు. బీఆర్ఎస్‌కు తన కుటుంబమే ప్రాధాన్యత. కాంగ్రెస్ పార్టీకి సీ టీమ్ బీఆర్ఎస్. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటే. అవినీతి, కుటుంబపాలన, బుజ్జగింపు రాజకీయాలు వారి లక్షణాలు. బీసీల ఆకాంక్షలను పట్టించుకునేది బీజేపీ మాత్రమే. బీసీలకు ఎక్కువ టికెట్లు ఇచ్చింది కూడా బీజేపీ నేత. ఇక్కడి నేతలు మోదీని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో ఇక్కడి నేతలకు సంబంధం ఉంది. విచారణ చేస్తున్న దర్యాప్తు సంస్థలను తిడుతున్నారు. జనాన్ని దోచుకున్న వారు.. ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేయాల్సిందే. రాష్ట్రాన్ని దోచుకోవాలన్నదే బిఆర్ఎస్, కాంగ్రెస్ లక్ష్యం. వారి పిల్లలకు దోచిపెట్టడమే వాళ్ల పని. మీ పిల్లల భవిష్యత్ వారికి ఏ మాత్రం పట్టదు. ఒక తరం భవిష్యత్‌ను ఃఖా ప్రభుత్వం నాశనం చేసింది. అబ్దుల్ కలామ్‌ను వాజ్‌పేయీ రాష్ట్రపతిని చేశారు. పీఏ సంగ్మా, బాలయోగిని స్పీకర్ చేసింది బీజేపీనే. రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిని చేసింది బీజేపీనే. గిరిజన మహిళ ద్రౌపతి ముర్మును రాష్ట్రపతిని చేసింది బీజేపీనే. ఓబీసీని అయిన నన్ను ప్రధానిని చేసింది బీజేపీనే. మెడికల్, డెంటల్ కాలేజీల్లో బీసీలకు 27శాతం రిజర్వేషన్ కల్పించామని మోదీ తెలిపారు.

డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తామన్న మాట గాలి మూటగా మారిపోయింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ నేతలను విడిచిపెట్టామని కాంగ్రెస్ నేతలు మాపై ఆరోపణలు చేస్తున్నారు. అవినీతి సొమ్ము తిన్న ఏ ఒక్కరినీ వదిలేది లేదు. అవినీతి చేసిన వారిని కచ్చితంగా జైలులో వేస్తాం.' ప్రధాని మోదీ హెచ్చరించారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ఈ ప్రభుత్వం అతి పెద్ద మోసం బీసీలకు చేసిందని ప్రధాని మోదీ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలను ఎప్పుడూ బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. వారు ఎప్పుడూ తమ కుటుంబం కోసమే పని చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేది బీఆర్ఎస్ పార్టీకి సీ టీమ్ అని

అన్నారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ బీజేపీ నిర్వహించిన భారీ బహిరంగ సభకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ పైన, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. వీరు ఏనాడూ బీసీ వ్యక్తిని సీఎం చేయాలని ఆలోచించలేదన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలకు ఎప్పుడూ బీజేపీ అండగా ఉంటుందని అన్నారు. 'అటల్ బిహారీ వాజ్ పేయీ ప్రభుత్వం సమయంలో మేమే ఏపీజే అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేశాం. జీఎంసీ బాలయోగిని బీజేపీ తొలి దళిత లోక్ సభ స్పీకర్ ను చేసిందని గుర్తు చేశారు. అలాగే తొలి దళిత రాష్ట్రపతిగా కూడా రామ్ నాథ్ కోవింద్‌ను చేసిందని, అలాగే ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా చేసి తొలి ఆదివాసీ వ్యక్తిని దేశాధినేత చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందని అన్నారు. తెలంగాణలో ఇప్పుడు బీసీ వ్యక్తి సీఎం కాబోతున్నారు.

నా కుటుంబ సభ్యులారా.. అహంకారం ఉన్నవారికి ప్రజలు ఓట్లు వేయరు. బీఆర్ఎస్ నేతల్లోనూ అలాంటి అహంకారం కనిపిస్తుంది. అవినీతి ప్రభుత్వాన్ని ఈసారి ఇంటికి పంపడం ఖాయం. 2019 లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు అలాంటి అహంకార సీఎంకు మీ ఓటుతో జవాబు ఇచ్చారు. ఇక్కడి నేతలు మోదీని తిడుతూ ఉంటారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వేరు వేరు కాదు. ఒకే నాణెళినికి ఉన్న రెండు ముఖాలు. బీఆర్ఎస్ నేతలకు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో కూడా సంబంధాలు ఉన్నాయి. ఆ కేసును సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తుంటే ఆ సంస్థలను ఇక్కడి నేతలు తిడుతున్నారు. ' వేల సంఖ్యలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తెలంగాణ యువత జీవితాన్ని బీఆర్ఎస్ సర్కారు నాశనం చేస్తోంది. టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ యువకుల జీవితాలను నాశనం చేస్తోంది. అన్ని నియామక పరీక్షల్లో అవకతవకలు కామన్ అయిపోయాయన్నారు.

పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నాం. మరో ఐదేళ్ల పాటు ఫ్రీగా బియ్యం ఇవ్వడాన్ని పొడిగిస్తున్నాం. ఇది మోదీ ఇస్తున్న గ్యారంటీ. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ కావాల్సిందే. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడాలని ప్రధాని మోదీ అన్నారు.

## బీఆర్ఎస్ ఓటమి ఖాయం

(మొదటి పేజీ తరువాయి..)

స్మరించుకున్నారు. నా కుటుంబసభ్యులారా అంటూ తెలుగులో ప్రసంగించిన మోదీ.. 'మీ ఆశీర్వాదంతోనే ప్రధాని అయ్యాను.. మీ ఆశీర్వాదంతోనే త్వరలో బీజేపీ బీసీ వ్యక్తి సీఎం అవుతారు' అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీపైనే విశ్వాసంతో ఉన్నారన్న ఆయన.. అన్నివర్గాల ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. తొమ్మిదేళ్లుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ విరోధి అధికారంలో ఉన్నారని సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి మోదీ ధ్వజమెత్తారు. ఆ విరోధిని ఇంటికి పంపాల్సిన అవసరం ఉందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం వచ్చిందన్న మోదీ.. ఆ మూడింటి విషయంలో బీఆర్?ఎస్? మోసం చేసిందని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఎందరో అమరులయ్యారని.. స్వరాష్ట్రంలో బీసీలను మోసం చేశారని మండిపడ్డారు. బీసీల ఆకాంక్షలను కేసీఆర్ సర్కార్ ఏనాడూ పట్టించుకోలేదని దుయ్యబట్టారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్? కాంగ్రెస్ సీ టీమ్ అని.. కాంగ్రెస్ బీఆర్?ఎస్ సీ టీమ్ అని ఆరోపించారు. రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటేనని చెప్పారు. అవినీతి, కుటుంబ పాలన, బుజ్జగింపు రాజకీయాలు బీఆర్?ఎస్, కాంగ్రెస్ లక్షణాలని ఆక్షేపించారు. బీసీల ఆకాంక్షలను పట్టించుకునేది బీజేపీ మాత్రమేనని మోదీ స్పష్టం చేశారు. బీసీలకు ఎక్కువ టికెట్లు ఇచ్చింది తమ పార్టీనే అని తెలిపారు. అబ్దుల్ కలామ్, రామ్‌నాథ్ కోవింద్, గిరిజన మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేసిన ఘటన భారతీయ జనతా పార్టీకే దక్కుతుందన్నారు. ఈ క్రమంలోనే ఓబీసీని అయిన తనను ప్రధానిని చేసింది, ఓబీసీలకు ఎంపీలుగా ఎక్కువ అవకాశాలిచ్చింది బీజేపీ అని చెప్పారు. బీసీ యువత కోసం బీఆర్?ఎస్ పార్టీ ఏమీ చేయట్లేదని.. వారికి రూ.లక్ష ఇస్తామని వాగ్దానం చేసి నెరవేర్చలేదని విమర్శించారు. బీఆర్?ఎస్ నేతల్లో అహంకారం కనిపిస్తోందని మోదీ మండిపడ్డారు. అవినీతి సర్కారును ఇంటికి పంపడం తథ్యమన్నారు. ఢంకా భజాయించి చెబుతున్నా.. బీఆర్?ఎస్ ఓటమి ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే నాణేనికి ఉన్న రెండు ముఖాలని ఆరోపించారు. తెలంగాణ యువతను కేసీఆర్ సర్కారు మోసం చేసిందన్న మోదీ.. టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ.. యువత జీవితాలను దుర్భరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను మోసం చేసిన బీఆర్?ఎస్?ను ఇంటికి పంపాలా.. వద్దా? అని ప్రశ్నించిన ప్రధాని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

## సకల జనుల సమరంతోనే తెలంగాణ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్7:** సకల జనులు సమరం చేస్తేనే తెలంగాణ వచ్చిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. 'జల్, జంగల్, జమీన్ అంటూ కుమురం భీం పోరాడారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం. రాష్ట్రం వచ్చి కూడా ఫలితాలు అందరికీ అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. హైదరాబాద్‌లో మోడీ సభలో ఆయమన మాట్లాడారు. మోదీ ఎన్నికలనే దృష్టిలో పెట్టుకుంటే ఆర్టికల్ 370 రద్దు చేసేవారు కాదు. మహిళా బిల్లు తెచ్చేవారు కాదు. ఎన్నో కీలక నిర్ణయాలు మోదీ తీసుకునేవారు కాదు. భారతీయుల గుండెల్లో ధైర్యం నింపిన వ్యక్తి ప్రధాని మోదీ. 3 దశాబ్దాల ప్రగతిని ఒక్క దశాబ్దంలోనే మోదీ సాధించారని పవన్ కల్యాణ్ అన్నారు. ఐదు సంవత్సరాలకు ఓ సారి ఎన్నికలు ఉండాలి తప్ప, ఐదేళ్ల పాటు ఎన్నికలు జరగడం సరికాదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి ఉందని అన్నారు. ప్రధాని మోదీ ఎన్నికల ప్రయోజనాలే ముఖ్యం అనుకుంటే ఆర్టికల్ 370 రద్దు, త్రిపుల్ తలాక్ లాంటివి కీలక నిర్ణయాలు తీసుకునేవారు కాదని అన్నారు. రామమందిరం నిర్మించగలిగేవారు కాదని అన్నారు. దేశ ప్రయోజనాలే మోదీని నిర్దేశిస్తాయి కానీ, ఎన్నికల ప్రయోజనాలు కాదని అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బీజేపీ భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఈ సభకు ప్రధాని మోదీ కూడా హాజరు కాగా, ఆయనపై ప్రశంసలు కురిపించారు. మోదీ అధికారంలోకి వచ్చాకే ఉగ్రదాడులు నియంత్రించ గలిగారని అన్నారు. ప్రతి భారతీయుడి గుండెల్లో ప్రధాని మోదీ ధైర్యం నింపారని కొనియాడారు. దేశంలో ఉన్న అత్యధిక జనాభా బీసీలు. మోదీ ప్రభుత్వం బీసీలను నోటితో చెప్పి ప్రేమించలేదని, సీటుతో ఇచ్చి ప్రేమించిందని అన్నారు. మాటలతో కాకుండా, బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి ప్రేమించిందని అన్నారు. ప్రధాని మోదీ ఎప్పుడూ దేశ ప్రయోజనాల కోసమే పనిచేస్తారు తప్ప.. ఎన్నికల ప్రయోజనాల కోసం కాదు. మోదీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తే ఆర్టికల్ 370, నోట్ల రద్దు చేసేవారు కాదు. తెలంగాణ సాధించినా నీళ్లు, నిధులు, నియామకాలు అందని పరిస్థితి. మోదీ నాయత్వంలో బీసీల తెలంగాణ రావాలి. నాలాంటి కోట్ల మంది కలలకు ప్రతిరూపమే నరేంద్ర మోదీ. నరేంద్ర మోదీ మరోసారి ప్రధానమంత్రి కావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నా. భారతదేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ 1 దేశంగా తీర్చిదిద్దగలిగే సత్తా ఉన్న నాయకుడు మోదీ' అని పవన్ కల్యాణ్ అన్నారు. 'భాగవతం పుట్టిన నేల ఇది. ఈ నేలలో బతుకు భారం అవ్వకూడదు. మోదీ నాయకత్వంలో బీసీలు తెలంగాణలో ఎదగాలి. బీసీలు ముఖ్యమంత్రి కావాలి. దీనికి జనసేన సంపూర్ణ మద్దతు ఉంటుంది. విజన్ 2047 లో భాగంగా ప్రపంచంలోనే భారత్ అగ్రగామి దేశం కావాలంటే.. మూడోసారి మోదీ సర్కార్ రావాలి. ఈ ఎన్నికల కోసం ప్రధాన మంత్రికి నేను అండగా ఉంటాను. తమ పార్టీతో కలిసి పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చినందుకు తెలంగాణ బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్‌కు ధన్యవాదాలు.

## టీ.కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబరు7:** తెలంగాణ కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగలు చల్లారడం లేదు. సెకండ్ లిస్ట్ విడుదల తర్వాత మొదలైన ఈ ఆగ్రహజ్వాలలు, మూడో జాబితా తర్వాత తారాస్థాయికి చేరాయి. అయా నియోజకవర్గాల్లో నిరసన సెగలు ఎగిసిపడ్డాయి. బోథ్, వనపర్తి, చెన్నూరు, పాలకుర్తి, డోర్నకల్, తుంగతుర్తి, సంగారెడ్డిలో ఆందోళనలు పీక్‌కి చేరాయి. డోర్నకల్ కాంగ్రెస్‌లో గందరగోళం నెలకొంది. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం. ఆ ఒక్క స్థానం మాత్రమేలో ఆశావాహుల మధ్య పోటీతో బలనిరూణకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో టిక్కెట్ రేసులో ఉన్న నేతలు పోటా పోటీగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. సుమారు ఐదు వేల మందితో బారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థి భూపాల్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. డోర్నకల్ అసెంబ్లీ స్థానం నుంచి టికెట్ కోసం భూపాల్ నాయక్, రామచంద్రనాయక్, నెహ్రూ నాయక్ ఈ ముగ్గురు నేతలు పోటీ పడు తున్నారు.. టిక్కెట్ కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేశారు. చివరికి కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ రామచంద్రనాయక్ వేపే మొగ్గు చూపింది. దీంతో నిరు త్సాహానికి గురైన మిగిలిన ఆశావాహులు తగ్గేదీలే అన్నట్లు ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఏకంగా నామినేషన్ వేసేందుకు సిద్ధ మవుతున్నారు. ఈ నేపథ్యంలో కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ తన ప్రజాబలాన్ని పార్టీ అధిష్టానానికి చూపే ప్రయత్నాలు చేశారు.. అందులో భా గంగానే ఐదు వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు.. వివిధ కళారూపాలు, బతుకమ్మలు బోనాలతో భారీ ర్యాలీగా తరలివచ్చి మరిపెడలోని ఎన్నికల రిట ర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడిన భూపాల్ నాయక్ ఖచ్చితంగా ఎన్నికల్లో విజయం సాధిస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో ఉంటానన్నారు.

# ఈసారి తెలంగాణ బరిలో కొత్త ముఖాలివే..

(నేటి ఫోకస్ న్యూస్–హైదరాబాద్, నవంబర్ 7)

ప్రస్తుత రోజుల్లో ఎన్నికల్లో పోటీ అంటే ఆషా మాషీ వ్యవహారం కాదు. సర్పంచ్ ఎన్నికల్లోనే కోట్లు ఖర్చు చేస్తున్న ఈ రోజుల్లో ఇక ఎమ్మెల్యేగా పోటీ చేయటమంటే మామూలు వ్యవహారం కాదు.ఆర్థిక, అంగ బలాలతో పాటు సామాజి కవర్గం, పరపతి, ఇతరత్రా అంశాలు అనేకం గెలుపు ఓటములను ప్రభావితం చేస్తాయి. అం దుకే ప్రధాన రాజకీయ పార్టీలు ఒకసారి గెపు పొందిన వారినే మళ్లీ మళ్లీ బరిలో దింపుతుం టాయి. ఇదే సమయంలో కొందరికి తొలిసారి టికెట్లు ఇస్తాయి. ఇప్పుడు తెలంగాణనే చూస్తే.. బీఆర్ఎస్ నుంచి నలుగురు, కాంగ్రెస్ నుంచి 25 మంది, బీజేపీ నుంచి 18 మంది అవకాశం దక్కించుకుని ఆత్మవిశ్వాసంతో ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. అయితే వీరి ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. ఇప్పటికే రాజకీ యాల్లో ఉండి ఎన్నికల్లో పోటీచేసిన వారికి అనుభవం ఎంత గానో ఉపయోగపడు తుంది. పార్టీల బలం తోపా టు కొత్తగా పరిచయం చేసుకోవాల్సిన అవ సరం ఉండదు. పోటీలో ఎదురయ్యే సమస్య లు, ఆటుపోట్లు, లోపాలు, లొసుగులు తెలుస్తాయి. ముఖ్యంగా పోల్ మేనేజ్‌మెంట్‌లో వనరులను ఎలా ఉపయోగించుకోవాలో అనేవాటిపై మంచి అవగాహన ఉంటుంది. కొత్త అభ్యర్థులు వీటన్నిం టినీ కొత్తగా ఆరంభించాల్సిందే. వీరికి అధిష్ఠానం అండ ఉన్నా... క్షేత్రస్థాయి శ్రేణుల



సహకారం అత్యంత అవసరం. ముఖ్యంగా ద్వితీయ స్థాయి నాయకులు, వారి పరిధిలో ఉండే కార్యకర్తల నమ్మకాన్ని చూరగొంటేనే ప్రజల్లోకి సాఫీగా వెళ్లడానికి సాధ్యమవుతుంది. ఈమేరకు అభ్యర్థుల్లో చాలామంది తాము టికెట్లు ఆశిస్తున్న నియోజకవర్గాల్లో ముందే ఏర్పాట్లు చేసుకున్నా రు. అయితే... పార్టీలో గతంలో పోటీ చేసిన అభ్యర్థులు, ఇతర ఆశావహుల నుంచి అసంతృప్తి ఉండగా... వారి మద్దతు సమీకరించడానికి ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ప్రత్యర్థులు బలమైన వారు కావడంతో వారిని ఢీకొనడానికి సర్వ శక్తులు కూడగట్టుకుంటున్నారు. ఉదాహరణకు... పాలకుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై పోటీ చేస్తున్న యశస్విని (కాంగ్రెస్) తనను తాను నిరూ పించుకోవడానికి శ్రమిస్తున్నారు. సిర్పూర్‌లో ఎమ్మెల్యే కోనప్ప బలమైన అభ్యర్థిగా ఉండగా... అక్కడ బీఎస్పీ తరపున పోటీ చేస్తున్న ప్రవీణ్‌కుమార్ బలం పొందేందుకు సర్వశక్తులు కూడగట్టు కుంటు న్నారు. బీఎస్పీ తరపున కేడర్‌ను పెంచుకో వడం తోపాటు వారి ద్వారా ప్రచారం నిర్వహించి, ఓటర్లను ఆకట్టుకోవడానికి ఆయన కృషి చేస్తు న్నారు.ఇక, రాష్ట్రంలోని అధికార పార్టీ తరఫున తొలిసారి పోటీ చేసే అవకాశం కొద్దిమందికే వచ్చింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజ కవర్గం నుంచి లాస్యనందిత, ఖానాపూర్ నియోజ కవర్గం నుంచి భూక్యా జాన్సన్, కోరుట్ల నుంచి డాక్టర్ సంజయ్, ములుగు నుంచి భాగ్యజ్యోతి పోటీ చేస్తున్నారు.కాంగ్రెస్: కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎక్కువ మందికి తమ అదృష్టాన్ని పరీక్షించుకునే అవకాశమిచ్చింది. ఇప్పటివరకు టికెట్లు పొందిన వారిలో రావి శ్రీనివాస్ (సిర్పూరు), అజ్మీరా శ్యామ్ నాయక్ (ఆసిఫా బాద్), కంది శ్రీని వాస్‌రెడ్డి(ఆదిలాబాద్), వెడ్మ బొజ్జు(ఖానాపూర్), ఎం.సునీల్‌కుమార్ (బాల్కొండ), వొడితల ప్రణవ్ (హుజూరాబాద్), మైనంపల్లి రోహిత్‌రావు (మెదక్), బండి రమేశ్(కూకట్‌పల్లి), కస్తూరి నరేందర్ (రాజేంద్రనగర్), మెగిలి సునీత(గోషా మహల్), సీహెచ్. పర్ణిక (నారాయణపేట), అనిరు ధ్‌రెడ్డి(జడ్చర్ల), వారిటి శ్రీహరి(మక్తల్), రఘువీర్‌రెడ్డి(నాగార్జునసాగర్), వెన్నెల (కంటో న్మెంట్), మామిడాల యశస్విని (పాలకుర్తి), మురళీ నాయక్(మహబూబాబాద్), నాయిని రాజేందర్ రెడ్డి (వ రంగల్ పశ్చిమ), కేఆర్ నాగరాజు(వర్ధన్నపేట), పరమేశ్వర్‌రెడ్డి(ఉప్పల్), నీలం మధు (పటాన్‌చెరు), పి.శ్రీనివాస్ (కరీం నగర్), మేఘారెడ్డి(వనపర్తి), డాక్టర్ మట్టా రాగమయి(సత్తుపల్లి), మాలోత్ రాందాస్(వైరా) ఉన్నారు. బీజేపీ లో తొలిసారి... రాణి రుద్ర మదేవి(సిరిసిల్ల), వి.మోహన్‌రెడ్డి(బోధన్), పి. రాకేశ్‌రెడ్డి(ఆర్మూర్),దినేశ్(నిజామాబాద్ గ్రామీ ణ), భోగ శ్రావణి (జగిత్యాల), కందుల సంధ్యారాణి(రామగుండం), సంగప్ప (నారా యణఖేడ్), పూసరాజు (ముషీరాబాద్), మిథున్ కుమార్ రెడ్డి(మహబూబ్‌నగర్), దశమం తరెడ్డి(జనగామ), కుంజ ధర్మారావు(భద్రాచలం), రామలింగేశ్వరరావు(సత్తుపల్లి),బాలరాజు (పిన పాక), రవికుమార్ (పాలేరు), అశ్వత్థా మరెడ్డి (వనపర్తి), రామచంద్ర రాజనర్సింహ (జహీరా బాద్), పడాల శ్రీనివాస్(ఆలేరు), డా.కె .ప్రసా దరావు(పరకాల) టికెట్లు పొందారు.

## గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే : మంత్రి జగదీశ్‌రెడ్డి

(నేటి ఫోకస్ న్యూస్–సూర్యాపేట,నవంబరు7)

గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మా ర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి జగదీష్ రెడ్డిఅన్నారు. సూర్యాపేటలో మంత్రికి మద్ద తుగా తండాలకు తండాలు ఏకగ్రీవమవు తున్నా యి. తాజాగా సూర్యాపేట రూరల్ మండలం రేఖ్యా నాయక్ తండా వాసులు మా బ్రతుకులను బాగు చేసిన మంత్రితోనే మా పయనం అంటూ ఏకగ్ర వంగా తీర్మానించారు. గ్రామస్తుల కోరిక మేరకు తండాకు వెళ్లిన మంత్రికి తండావాసులు మంగళ హారతులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్, బీజేపీలు గిరిజనులను ఓటు బ్యాంకుగానే చూసా యి తప్పా, వారి బాగోగులను ఏనాడూ పట్టించు కోలేదన్నారు. సీఎం కేసీఆర్ గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చి గిరిజనులకు ఆత్మగౌ



రవాన్ని కల్పించి వారి గోస తీర్చారన్నారు. గిరిజన గ్రామాల్లో స్వయం పాలనను అందించిన గొప్ప మనసున్న నేత సీఎం కేసీఆర్ అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గిరిజన తం డాల్లో రోడ్లు, మంచి నీటి వసతులను కల్పించడంతోపాటు పం చాయతీలకు పక్కా భవనాలను నిర్మించా మన్నారు. బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యం అన్నారు. తనను తండాకు పిలిచి ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన తండా వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ 12 అభ్యర్థులతో నాలుగో జాబితా విడుదల

(నేటి ఫోకస్ న్యూస్–హైదరాబాద్,నవంబరు7)

భారతీయ జనతా పార్టీ12 మంది అభ్యర్థు లతో నాలుగో జాబితాను ప్రకటించింది. ఇప్ప టికే మూడు విడుతలుగా 88 మందిని ఖరా రు చేసిన విషయం తెలిసిందే. దీంతో మొత్తం 100 స్థానాల్లో అభ్యర్థులను బరిలో నిలిపింది. మరో 19 స్థానాలు పెండింగ్‌లో ఉండగా.. వాటిలో 7 సీట్లు జనసేనకు కేటాయించింది.




నామినేషన్ల గడువు మరో మూడు రోజుల్లో ముగియనున్నప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో అభ్యర్థులను ప్రకటించకపోవడం గమనార్హం.

### బీజేపీ నాలుగో జాబితా..

1)చెన్నూరు– దుర్గం అశోక్
2) ఎల్లారెడ్డి– వీ. సుభాష్ రెడ్డి
3) వేములవాడ– తుల ఉమా
4) హుస్నాబాద్– బొమ్మ శ్రీరామ చక్రవర్తి
5) సిద్దిపేట– దూది శ్రీకాంత్
6) వికారాబాద్– పెద్దింటి నవీన్ కుమార్
7) కొడంగల్– బంటు రమేష్ కుమార్
8) గద్వాల– బోయ శివ
9) మిర్యాలగూడ– సాదినేని శ్రీనివాస్
10) మునుగోడు– చెలమల్ల కృష్ణారెడ్డి
11) నకిరేకల్– నకరకంటి మొగులయ్య
12) ములుగు– అజ్మీరా ప్రహ్లాద నాయక్

## సిఎంతో అన్ని ఇబ్బందులే

### నేను పరాయి వాడికి కాదు : ఈటల రాజేందర్

(నేటి ఫోకస్ న్యూస్–హైదరాబాద్,నవంబరు7)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో 15 సంవత్సరాలు ఉన్నానని.. తాను పరాయి వాడిని కాదని.. ఈ నియోజకవర్గ బిడ్డనేనని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. గజ్వేల్ ప్రజలకు ఏ అవసరమైనా వస్తే ఎప్పుడైనా కలిశారా? అని ప్రశ్నించారు. ఫామ్ హౌస్‌లో ముఖ్యమంత్రి ఉంటే చుట్టూ ప్రక్కల గ్రామాలు తీవ్ర ఇబ్బందికి గురయ్యాయన్నారు. సీఎం



కేసీఆర్ ఫామ్ హౌస్‌కి వస్తున్నారంటే రోడ్డు పక్కన కంకులు, జామకాయలు అమ్ముకునే వారికి కూడా ఇబ్బందేనని ఈటల పేర్కొన్నారు. ఈ రోజు తాను నామినేషన్‌కి వస్తున్నానని ప్రజలు తన ర్యాలీలకు రాకుండా ఆపడానికి కోట్ల రూపాయలతో ప్రజలను అడ్డుకోవాలని చూశారని ఈటల పేర్కొన్నారు. ఈ ఎన్నిక కేసీఆర్ అహంకారానికి.. మన ఆత్మ గౌరవానికి మధ్య జరుగుతోందన్నారు. గజ్వేల్‌లో ఇళ్లు లేని వారందరికీ డబుల్ బెడ్ రూంలు కట్టిస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్ పాలనలో ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే ఒకరికే పెన్షన్ వస్తుందని.. అదే బీజేపీ అధికారంలో ఉంటే ఇద్దరికీ వస్తుందని ఈటల రాజేందర్ వెల్లడించారు.

## ప్రజలు మార్పు కోరుకుంటున్నారు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి

(నేటి ఫోకస్ న్యూస్–సిద్దిపేట,నవంబరు7)

సీఎం కేసీఆర్ నియంత పాలనపై తిరుగుబాటు చేసి ఇంత పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌లో 30 వేల కుటుంబాల భూములను లాక్కున్న కర్కోటకుడు కేసీఆర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మాఫియా విలయతాండవం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని.. దీనికి నాంది గజ్వేల్‌లో జరగాలని గజ్వేల్ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. "మీరు వేసే ఓటు కేసీఆర్ కుటుంబానికి వేస్తారా? మీ కుటుంబాలకు వేస్తారా. బీజేపీకి ఓటు వేస్తే మీ పిల్లల భవిష్యత్తుకు వేసి



నట్లు" అని అన్నారు. కాళేశ్వరం నీళ్ళు కేసీఆర్ ఫామ్ హౌస్‌కు వస్తున్నాయన్నారు. గజ్వేల్ ప్రజలు అంగట్లో పశువులు అనుకుంటున్నారని.. డబ్బులిస్తే ఓట్లు వేస్తారని అనుకుంటున్నారని.. కానీ గజ్వేల్ ప్రజలు పులి పిల్లలు అని అన్నారు. లక్షల కోట్ల రూపాయలు వెదజల్లి ఎన్నికల్లో గెలవాలను కుంటు న్నారని ఆయన విమర్శించారు. భద్రా చలంలో శ్రీరాముల వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్ళేది సంప్రదాయమని.. కానీ కేసీఆర్ వెళ్ళరన్నారు. గజ్వేల్ డబుల్ బెడ్ రూం ఇస్తానని ఇంత వరకు ఇవ్వ లేదు కానీ ఉన్న ఇండ్లు గుంజు కున్నారని ఆరోపించారు. నియంతృత్వ పాలన మీద, రజాకార్ల పాలన మీద వదిలిన బాణం ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేను కలవని ప్రజలు ఎవరైనా ఉన్నారంటే గజ్వేల్ ప్రజలే అని చెప్పుకొచ్చారు. ఈటెల రాజేందర్ గజ్వేల్ నుంచి పోటీ చేస్తానని అనగానే పక్క నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సమావేశం పెట్టుకున్నారన్నారు. ఈ పది సంవత్సరాలు కుటుంబ అభివృద్ధి చూసుకున్నానని.. ఇప్పుడు గెలిపిస్తే ప్రజల్ని చూసుకుంటా అంటున్నారని అన్నారు. ఈటెల గజ్వేల్ నుంచి పోటీ చేస్తానని అనగానే కామారెడ్డికి కేసీఆర్ పారిపోయారన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే బీసీ బిడ్డ ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు. దేశంలో మొట్టమొదటి ప్రధానమంత్రి బీసీ బిడ్డ నరేంద్ర మోడీఅని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌లో ఇంకా ఆ మూడు స్థానాలపై సస్పెన్స్

(నేటి ఫోకస్ న్యూస్–హైదరాబాద్,నవంబరు7)

బిఆర్ఎస్‌లో ఇంకా ఆ మూడు స్థానాలపై సస్పెన్స్ వీడలేదు. గోషామహల్, నాంపల్లి, అలం పూర్ అభ్యర్థులపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఆగ్‌స్టు 21న ప్రకటించిన బీఆర్ఎస్ జాబితాలో సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంనే అభ్యర్థిగా సీఎం కేసీ ఆం ప్రకటించారు. ఆ తర్వాత అలంపూర్ అభ్య ర్థిపై గులాబీ బాస్ మనసు మార్చుకున్నారు. పార్టీ అధినేత అబ్రహంకు బిఫాం ఇవ్వకుండా పక్కన పెట్టేసారు. అబ్రహం స్థానంలో విజయుడు పేరును ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి ప్రతిపాదించారు. ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి ఒత్తిడితో సిట్టింగ్ ఎమ్మెల్యే టికెట్ కట్ చేయాలని నిర్ణయించుకున్నారు. అబ్రహం స్థానంలో స్థానిక నేత విజ యుడికి టికెట్ ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించారు. బీఫామ్ కోసం పార్టీ పెద్దలపై సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం ఒత్తిడి చేస్తున్నారు. కాగా అబ్రహంను ప్రగతి భవన్ పెద్దలు బుజ్జగిస్తున్నారు. నేడో.. రేపో విజయుడికి బీఫామ్ అందించే అవకాశం ఉన్నట్లు సమాచారం. మిగిలిన నాంపల్లి, గోషా మహల్ అభ్యర్థులపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఆ రెండు నియోజకవర్గాలకు ఇప్పటివరకు ముఖ్య మంత్రి అభ్యర్థులను ప్రకటించలేదు. ఆ రెండు నియోజకవర్గాల్లో ఎంఐఎంకు మేలు చేసేలా బీఆర్ఎస్ ఫ్రెండ్లీ పోటీ చేయనుంది. దానికి ప్రతిగా జూబ్లీహిల్స్ రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్‌కు లాభం జరిగేలా ఎంఐఎం పోటీ ఉంటుంది. ఇన్నాళ్లు ఎంఐఎం నిర్ణయం కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎదురు చూశారు. ఎంఐఎంతో ఫ్రెండ్లీ పోటీపై చర్చలు కొలిక్కి వచ్చాయి. గోషామహల్‌కు నంద కిషోర్ బిలాల్, నాంపల్లికి ఆనంద్ గౌడ్ పేర్లను కేసీఆర్ దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈరోజో రేపో వారికి బి ఫామ్‌లు అందించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది.

## కరెంటుపై కట్టుకథలు చెప్పడం మానుకోండి : కవిత

(నేటి ఫోకస్ న్యూస్–నిజామాబాద్, నవంబరు7)

కరెంటు సరఫరాపై కట్టుకథలు చెప్పడం మానేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఎమ్మెల్సీ కవిత సూచించారు. పెద్దపల్లిలో ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణకు ప్రధాని మోదీ ప్రభుత్వం నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నదంటూ కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్)లో చేసిన పోస్టుపై కవిత స్పందించారు. తెలంగాణ విద్యుత్తు పీక్ డిమాండ్ 15,500 మెగావాట్లుగా ఉంటే ఎన్టీపీసీ ద్వారా తెలంగాణకు కేవలం 680 మెగావాట్లు మాత్రమే సరఫరా అవుతుందన్నారు. అంటే తెలంగాణ వినియోగిస్తున్న విద్యుత్‌లో పెద్దపల్లి ఎన్టీపీసీ ద్వారా వస్తున్నది కేవలం నాలుగు శాతం మాత్రమేనని స్పష్టం చేశారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వమే నిరంతర విద్యుత్‌ను అందజేస్తుందంటూ అబద్దాలను వ్యాప్తి చేయవద్దని సూచించారు. సీఎం కేసీఆర్ కృషి వల్లే తెలంగాణలో కరెంటు కష్టాలు తీరాయని, విద్యుత్ లోటు నుంచి మిగులు విద్యుత్ వరకు రాష్ట్రాన్ని అతి తక్కువ సమయంలో తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రిదేనని చెప్పారు.

## ప్రజల ముఖ కవళికల ఆధారంగా వారి మూడ్‌ను అంచనా వేసేందుకు టెక్ నిపుణులు సరికొత్త టెక్నాలజీ

(నేటి ఫోకస్ న్యూస్–హైదరాబాద్,నవంబరు7)

ఎన్నికల ప్రచారంలో జరిగే ఎలాంటి కార్యక్రమంలోనైనా పాల్గొనే సాధారణ ప్రజల ముఖ కవళికల ఆధారంగా వారి మూడ్‌ను అంచనా వేసేందుకు టెక్ నిపుణులు సరికొత్త టెక్నాలజీని డెవలప్ చేస్తున్నారు. ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ ముంబై కంప్యూటర్ నిపుణులు చేపట్టిన ఈ ప్రాజెక్టు సమీప భవిష్యత్తులో జరిగే ఎన్నికల ప్రక్రియలో కీలకంగా మారనున్నదని అభిప్రాయ పడుతున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పనిచేసే ఈ విధానం త్వరలోనే అందుబాటులోకి రానున్నది. ఎన్నికలు వచ్చాయంటే ర్యాలీలు, సభలు, వాహనాల శ్రేణితో జరిపే పాదయాత్రలతో అంతా సందడి వాతావరణం నెలకొంటుంది. అయితే, ఇందులో పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల కంటే ప్రచారంలో పాల్గొనే సాధారణ జనాలే ఎక్కువగా ఉంటారు. టీవీల్లో కనిపించే నాయకులను కళ్లారా చూసేందుకు కొందరు వస్తుంటారు. స్థానిక నేతల ప్రోద్బలంతో సమూహంలో కలిసేవారు మరికొందరు ఉంటారు. ఇలా ఎన్నికల కార్యక్రమాల్లో పాల్గొనే జనాల మూడ్‌ను అంచనా వేసేందుకు ప్రత్యేక టెక్నాలజీని డెవలప్ చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ.ఐ) ఆధారంగా పనిచేసే విధానం ద్వారా సమావేశాలు, మహాసభలు, ర్యాలీల్లో పాల్గొన్న జనాలు సంబంధిత పార్టీ గురించి ఏమి ఆలోచిస్తున్నారనే విషయాన్ని తెలుసుకునేలా డిజైన్ చేస్తున్నారు. ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ ముంబై కంప్యూటర్ నిపుణులు చేపట్టిన ఈ ప్రాజెక్టు రాబోయే ఎన్నికల్లో కీలకంగా మారనున్నదని టెక్ నిపుణులు చెబుతున్నారు. టెక్నాలజీ పరిధి విస్తరిస్తున్నది. ఇప్పటికే ఏఐ మెషిన్ లెర్నింగ్ ఆధారిత టెక్నాలజీల సాయంతో అన్ని రంగాల్లో శరవేగంగా దూసుకుపోతున్నది. తాజాగా రాజకీయాల్లోనూ ఈ అధునాతన టెక్నాలజీ ప్రాధాన్యత పెరుగుతున్నది. ప్రస్తుతం దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సందడి నెలకొనడంతో?. ఓవైపు డిజిటల్ మీడియా, మరోవైపు ఏఐ, ఎంఎల్ వంటి టెక్నాలజీతో కూడిన వ్యవస్థలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు నిపుణులు కృషి చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ ఐఐటీ, ముంబై ఐఐటీ టెక్ నిపుణులు ఏఐ ఆధారిత వ్యవస్థను డిజైన్ చేసేందుకు సిద్ధమయ్యారు.



## చంద్రబాబుకు కొనసాగుతున్న చికిత్స

(నేటి ఫోకస్ న్యూస్–హైదరాబాద్,నవంబరు7)

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మంగళవారం ఉదయం ఎల్వీప్రసాద్ ఆస్పత్రికి చేరుకున్నారు. ప్రస్తుతం చంద్రబాబుకు ఎల్వీప్రసాద్ వైద్యులు కంటికి శస్త్ర చికిత్స చేస్తున్నారు. నిన్న(మంగళవారం) ఏఐజీ ఆస్పత్రిలో టీడీపీ అధినేతకు వైద్యులు చర్మ సంబంధిత పరీక్షలు నిర్వహించారు. కాగా.. రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన అనంతరం చంద్రబాబుకు వైద్య పరీక్షలు అవసరం వైద్యులు సూచించడంతో ఆ తరువాతి రోజు టీడీపీ అధినేత హైదరాబాద్‌కు వచ్చారు. రెండు రోజుల పాటు ఏఐజీ ఆస్పత్రిలో టీడీపీ చీఫ్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఎల్వీ ప్రసాద్‌కు వెళ్లగా బాబుకు వైద్యులు కంటికి సంబంధించిన పరీక్షలు చేశారు. ఈరోజు బాబు కంటికి శస్త్ర చికిత్స చేస్తామని వైద్యులు తెలిపారు. అలాగే నిన్న మరోసారి ఏఐజీ ఆస్పత్రికి వెళ్లిన చంద్రబాబుకు అక్కడి వైద్యులు చర్మ సంబంధిత పరీక్షలు చేశారు. ప్రస్తుతం నేడు ఎల్వీప్రసాద్ ఆస్పత్రిలో చంద్రబాబు కంటి శస్త్ర చికిత్స కొనసాగుతోంది. జూన్‌లో ఎడమ కంటికి చంద్రబాబు సర్జరీ చేయించుకున్న విషయం తెలిసిందే.



## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాన్వాయ్‌ని తనిఖీ చేసిన

(నేటి ఫోకస్ న్యూస్–నిజామాబాద్,నవంబరు7)

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాన్వాయ్‌ని పోలీసులు మంగళవారం తనిఖీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్‌లో పర్యటిస్తున్న కవిత వాహనాన్ని ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీసులకు ఎమ్మెల్సీ కవిత పూర్తిగా సహకరించారు. ఆమె వాహనంతో పాటు తన వెంట ఉన్న ఇతర వాహనాలను సైతం పోలీసులు చెక్ చేశారు. తనిఖీకి సహకరించిన ఎమ్మెల్సీకి పోలీసులు ధన్యవాదాలు తెలిపారు.

## స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తొలగింపు

(నేటి ఫోకస్ న్యూస్–నవంబరు7)

స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి ఆర్. హరిప్రకాశ్‌ను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా హరిప్రకాశ్‌ను ఆదేశిస్తూ ఆర్థిక శాఖ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చింది. అలాగే ఆ శాఖలోని జాయింట్ డైరెక్టర్ విజయభారతికి స్టేట్ ఆడిట్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వేధింపులు, అక్రమ బదిలీలపై ఆర్.హరిప్రకాశ్‌పై గత కొంతకాలంగా ఆడిట్ ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆర్.హరిప్రకాశ్‌ను స్టేట్ ఆడిట్ డైరెక్టర్‌గా తొలగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

నేటి ఫోకస్ న్యూస్
బుధవారం, 08 నవంబర్, 2023



**మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్** కాంబినేషన్‌లో వస్తున్న సినిమా 'గుంటూరు కారం' నుండి ఒక పాట లీక్ అయింది. సాంఘిక మాధ్యమంలో ఈ పాటలో ఒక చిన్న బిట్ వైరల్ అవుతోంది. ఈ సినిమాకి థమన్ సంగీతం సమకూరుస్తున్నాడు. ఎందుకో ఈ సినిమా మొదటినుండి దగ్గరనుంచీ వార్తల్లో ఉంటూ వస్తోంది. షూటింగ్ చాలాసార్లు పోస్టుపోన్ అవటం, ... కథానాయకురాలి మారటం, తరువాత ఛాయాగ్రాహకుడు మారిపోవటం, ఇలా ఈ సినిమా వార్తల్లో ఉంటూ వస్తోంది. మహేష్ బాబు అభిమానులు ఈ సినిమా నుండి ఎప్పుడు మొదటి పాట విడుదలవుతుందా అని ఎదురుచూస్తూ వున్న సమయంలో ఇందులోంచి ఒక పాట లీక్ అవటం, అందులో ఒక బిట్ వైరల్ అవటంతో మళ్ళీ ఈ సినిమా వార్తల్లో నిలిచింది. ఈ సినిమాకి సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) నిర్మాత, శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు కాగా, ఇందులో రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, రావు రమేష్, మురళి శర్మ ఇంకా చాలామంది నటులు వున్నారు. దర్శకుడు త్రివిక్రమ్ పుట్టినరోజు ఈనెల 7వ తేదీన ఈ సినిమా నుండి ... చెయ్యాలని చిత్ర నిర్వాహకులు అనుకున్నారు, అందులో పాట అయితే బాగుంటుంది అని కూడా అనుకున్నారు. ఇంతలోపే ఇలా లీక్ అవటంతో ఈ పాటనే 7వ తేదీన విడుదల చేయొచ్చు అని కూడా ... నడుస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు అనిరుధ్ ఈ 'గుంటూరు కారం'లో ఓ పాట పాడాడు. ఇప్పుడు లీక్ అయిన పాట 'మసాలా బిర్యానీ' అనేది అతను పాడిందే. అయితే ఇలా లీక్ అయిన పాట 'మసాలా బిర్యానీ' బావుందని మహేష్ బాబు అభిమానులు అంటున్నారు.



# నకిలీ వీడియోలపై చర్యలు తీసుకోవాలి: అమితాబ్

# సలార్ సినిమా మళ్లీ వాయిదా..

**అనసూయ భరద్వాజ్** ...

అది ఎటువంటి పాత్ర అనేది తనకి తెలియదని చెప్పింది అనసూయ.

కొన్ని రోజుల క్రితం సైమా 2023 అవార్డుల వేడుకల నుండి ఒక వీడియో వైరల్ అయింది తెలుసు కదా. అందులో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఉత్తమనటి ... 'సీతారామం'లో నటించిన మృణాల్ ఠాకూర్‌కి ... చారు. ఈ సందర్భంగా అల్లు అరవింద్, మృణాల్‌ని ఆశీర్వదించారు. ఇంతకు ముందు నేను ఒక హీరోయిన్ (లావణ్య త్రిపాఠి)కి తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకొని ఇక్కడే సెటిల్ అయిపో అని ఆశీర్వదిస్తే, ఆ అమ్మాయి మా కుటుంబ సభ్యుడనే చేసుకొని ఇక్కడే సెటిల్ అయిపోయింది. మృణాల్ ఠాకూర్ కి కూడా అలాంటి బ్లెస్సింగ్స్ ఇచ్చారు అల్లు అరవింద్. అప్పట్లో ఆ ... ఆమెని అడుగుతూ ఉన్నారట. తెలుగు అబ్బాయిని చూసుకున్నావా? మాకు చెప్పలేదు అని. ఇక వాళ్ళకోసం ఇంత ఇన్స్టాగ్రామ్‌లో ఒక మెసేజ్ పెట్టేసింది. "నేను ఒక తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకున్నాను అని ఒక పుకారు వచ్చింది. కానీ సారీ నేను చేసుకోలేదు, అదంతా వట్టి పుకారు మాత్రమే. నాకు కేవలం ఆశీర్వాదం మాత్రమే లభించింది.





# 'ఆ చీర నాకు ప్రాణం..'

**పెళ్లి చీరలో** జాతీయ అవార్డును అందుకొని అందరి దృష్టిని ఆకర్షిం చింది అందాభామ అలియాభట్. ఈ విషయంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'ఆ చీర నాకు ప్రాణం. ఏదైనా పెద్ద ఈవెంట్ అయితే ముందు గుర్తొచ్చేది ఆ చీరే. నాకు నగలపై కూడా ఇంట్రెస్టుండదు. ఆ చీర అంటే మాత్రం ఎందుకో పిచ్చి. సాధారణంగా నాలాంటి ఆడవాళ్లు ఇలాంటి వేడుకల్లో కొత్తకొత్త డ్రస్సులో కనిపించాలనుకుం టారు. నేను మాత్రం ఆ చీరలోనే కనిపించాలనుకుంటా. నాకు అదో తృప్తి' అంటూ చెప్పుకొచ్చింది అలియా. తనపై వస్తున్న ట్రోల్స్ గురించి స్పందిస్తూ 'కుటుంబంతో ప్రశాంతం గా ఉండాలనుకుంటే ముఖ్యంగా మనం సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలి. అక్కడి కామెంట్స్ చదివినా, చూసినా మనశ్శాంతి ఉండదు. అపోహలు, అపార్థాలు తలెత్తే ప్రమాదం ఉంది. నా అదృష్టం.. అర్థం చేసుకునే భర్త దొరికాడు' అని ఆనందం వ్యక్తం చేసింది అలియాభట్..